22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- 13 పరీక్ష కేంద్రాలు.. 4230 మంది విద్యార్థులు
- అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి, మే19: జిల్లాలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుంచి 28 వరకు ఉంటాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 13 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని వివరించారు. ఫస్టియర్‌లో 2538 మంది, సెకండియర్ విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది హాజరు కానున్నా రని పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందు కు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, డీఈవో మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, మే 19: ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించటానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, మే 19(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి: జిల్లాలోని ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 .15 గంటలకు కలెక్టరేట్‌లోని హెలిప్యాడ్ వద్దకు శాఖ మంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, మధ్యాహ్నం 12 .30 గంటలకు ఎలిగేడు మండలం ముప్పిరితోటకు రోడ్డు మార్గం ద్వారా మంత్రులు చేరుకుంటారని వివరించారు. మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు ముప్పిరితోటలో నిర్వహించే భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మంత్రులు ఎలిగేడు మండలం శివపల్లిలోని పెద్దపల్లి ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 3.15 గంటలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు బయలు దేరుతారని వెల్లడించారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొప్పుల హయాంలోనే అభివృద్ధి

- నేడు ధర్మారం అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సిద్ధం
- కాంగ్రెస్ నాయకుల సవాల్ స్వీకరణ
- బీఆర్ఎస్ నాయకుల స్పష్టీకరణ
- మాజీ మంత్రి ఈశ్వర్‌పై ఆరోపణలు చేస్తే ఇకపై సహించేది లేదు

ధర్మారం,మే19: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హయాంలో ధర్మపురి నియోజకవర్గంతో పాటు ధర్మారం మండలంలో చేసిన అభివృద్ధి పనులపై చర్చకు తాము సిద్ధమేనని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. సోమవారం మండల కేంద్రంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, రైతు బంధు సమితి మాజీ జిల్లా సభ్యుడు పూస్కురు రామారావు, నాయకులు మాట్లాడారు. వరుసగా 6 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఘనత కొప్పుల ఈశ్వర్ కు దక్కిందనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు విప్ అడ్లూరి మెప్పుకోసం అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశ్వర్ ద్వారా సొంత పనులు చేసుకున్న కొందరు కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకోవ డంతో కొప్పుల ఈశ్వర్ సహకారంతో 2006లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జడ్పీటీసీ గా గెలిచాడనే విషయం ఆ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. దళిత బంధుపై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయినప్పటికీ అంబేద్కర్ అభిహస్తం పథకం ద్వారా ఒక్కరికైనా రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించారా అని ప్రశ్నించా రు. ఎమ్మెల్యేగా ఈశ్వర్ చేసిన అభివృద్ధిపై తాము ఆధారాలతో చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ధర్మారం మండలంలో జరిగిన అభివృద్ధిపై ఈనెల 20న ఉదయం 9 గంటలకు ధర్మారం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కాం గ్రెస్ చేసిన సవాల్‌ను తాము స్వీకరించామని, నేటి చర్చకు ఆ పార్టీ నాయకులు రావాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు తుమ్మల రాంబాబు,గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మిట్ట తిరుపతి, దాడి సదయ్య, ఎండీ రఫీ,ఆవుల లత, గుజ్జేటి కనక లక్ష్మీ,ఎగ్గెల స్వామి,కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్,పాక వెంకటేశం,దేవి నళినీ కాంత్,సల్వాజి మాధవరావు, దేవి వంశీ కృష్ణ,ఆవుల శ్రీనివాస్,ఆవుల వేణు, అజ్మీర మల్లేశం,అజ్మీరా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కొండవేన అశోక్, S/o. ఓదెలు, వయస్సు: 33 సం||లు, వృత్తి: వ్యాపారం, ఇ.నెం. 2-11/ఏ, గ్రా|| నాగెపల్లి మం: రామగిరి, జిల్లా: పెద్దపల్లి, జిల్లా పెద్దపల్లి సబ్ జిల్లా మంథని జిల్లా ప్రజా పరిషత్ పెద్దపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మండల ప్రజా పరిషత్ మరియు రెవెన్యూ మండలం: రామగిరి కోడ్ నెం.021 గ్రామ పంచాయతి మరియు రెవెన్యూ గ్రామము నాగెపల్లి ఆర్.సి.సి. బిల్డింగ్ ఇ.నెం. 2-67 (అసెస్మెంట్ నెంబర్:201385228) ఆర్.సి.సి. బిల్డింగ్ కట్టబడిన విస్తీర్ణం: 1089 చ||ఫీట్ల మొత్తం విస్తీర్ణం: 121.00 చ|| గజాలు సమానం 101.16 చ||మీ||లు లో గల ఈ హద్దులు:

తూర్పు : జీ.పి. సిసి రోడ్డు
పడమర : రంగారావు గారి భూమి
ఉత్తరం : కొండవేన పర్వతాలు గారి ఇల్లు
దక్షిణం : కొండవేన మధునయ్య గారి ఖాళీ స్థలము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్:9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది Smt. Mylagani. Mounica D/o. Madhunaiah W/o.Madhukar, Age:33yrs, Occ: Business, H.No. 4-8, Goureddipet village Mandal & Dist: Peddapalli.

Situated at Raghavapur Revenue Village, Gramapanchayath Raghavapur Mandal, Peddpalli District Peddapalli. within Registration District Karimnagar Sub-Dist Peddapalli All that Part and Parcel of Open Plot in Sy.No. 1100/1/5/1, an Extent of 2420.00 Sy.Yards as to 2023. 36 Sq Meters Bounded By:

North: Road
South: Open Place of Ambati Gangamma
East: Open Place of Katam Shirisha
West: Open place of Donor (Mekala Devamma)

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

టోల్‌ప్లాజా నిర్వహణపై ఎమ్మెల్యే ఆగ్రహం

టోల్ ప్లాజాలో ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పాలకుర్తి, మే 19: బసంత్‌నగర్ టోల్‌ప్లాజా నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, లారీ యజమానులు సంయుక్తంగా సోమవారం హెచ్‌కేఆర్ టోల్‌ప్లాజా వద్ద ధర్నా చేశారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు నిర్మించిన నాలుగులైన్ల రహదారి నిర్మాణసంస్థ హెచ్‌కేఆర్ స్థానికంగా కనీసం సర్వీస్ రోడ్లు వేయకుండా, రోడ్డు మెయింటనేన్స్ లేకుండా, అడ్డగోలుగా టోల్ ఫీజు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆందోళన చేశారు. స్థానికంగా లారీ యజమానులకు టోల్‌ఫీజులో రాయితీ ఇవ్వడం లేదని మండిపడ్డారు. దీంతో లారీ యజమానులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నదన్నారు. కాంగ్రెస్ నాయకులు, బసంత్‌నగర్, కన్నాల, ఎన్టీపీసీ, గోదావరిఖని లోకల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, సుమారు 6 గంటల పాటు టోల్‌ప్లాజా వద్ద ధర్నా చేశారు. ఉదయం నుంచి ప్లాజా వద్ద ఎలాంటి ఫీజు లేకుండా వాహనాలను పంపించారు. పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక్కడ కన్నాల సింగిల్‌విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముక్కెరశ్రీనివాస్, గంగాధరి రమేశ్ గౌడ్, పర్శవేణి శ్రీనివాస్, పాత రవీందర్, తువ్వ సతీశ్ యాదవ్, శ్రావణ్‌కుమార్, వాసుదేవరావు, పోతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు

జ్యోతినగర్(రామగుండం), మే 19: రామగుండంలోని జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.2 కోట్లు మంజూరైనట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. సోమవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి హైస్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే నూతన పాఠశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ధర్మారం,మే 19: ధర్మారం మండల పరిషత్ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

జూలపల్లి, మే 19 ః బాలరాజ్‌పల్లి గ్రామానికి చెందిన బండారి మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మేనమామ. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కలిసి మల్లయ్య కొడుకు, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి నర్సయ్యను పరామర్శించి ఓదార్చారు. మల్లయ్య చిత్ర పటం వద్ద పూలు చల్లి నివాళులు అర్పించారు.

భార్యను గొంతు పిసికి చంపిన భర్త

కాల్వశ్రీరాంపూర్, మే19: కట్టుకున్న భర్త తన భార్యను గొంతు నలిమి చంపిన సంఘటన మండలంలోని పందిల్లలో సోమవారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పందిల్ల గ్రామానికి చెందిన సూర రాజు కుమార్‌కు అంజలి (27)తో పదేళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరి మధ్య కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో తన భార్యను ఎలాగైనా చంపాలనుకున్న రాజుకుమార్ ఆదివారం సాయంత్రం సమయంలో అంజలితో గొడవపడ్డాడు. గొంతు పిసికి చంపి ఆమెను అక్కడే పడేసి బయటకు వెళ్లి పోయాడు. అంజలి తండ్రి సంపంగి మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రాజుకుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పెద్దపల్లి దవాఖానకు తరలించారు.

ముగ్గురు ఏసీపీలు బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, మే 19: రామగుండం కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఏసీపీలు బదిలీ అయ్యారు. ఎస్‌బీ ఏసీపీ ఎస్వీ రాఘవేంద్రరావు ఎస్ఆర్‌నగర్ హైదరాబాద్‌కు, సీసీఎస్ ఏసీపీ ఎన్ వెంకటస్వామి జగిత్యాల ఏసీపీగా, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జాన్ నర్సింహులు డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో సిరిసిల్ల డీసీఆర్బీ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్ బదిలీ అయారు. సోమవారం రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆర్జీ - 3 సివిల్ సిబ్బందిపై కాంగ్రెస్ నాయకుడి దాడి

రామగిరి మే 19 : ఆర్జీ –3 డివిజన్ సివిల్ విభాగం సిబ్బందిపై సోమవారం నాగెపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దాడి చేసినట్లు తెలిసింది. ఆర్జీ–3 ఓసీపీ –2 ప్రాజెక్ట్ సమీపంలోని కెనాల్‌లో ఇటీవల చేసిన బ్లాస్టింగ్ వల్ల నాగెపల్లిలో ఇండ్లు దెబ్బతిన్నాయి. అధికారుల ఆదేశాల మేరకు మరమ్మతులు పర్యవేక్షిస్తున్న మేనేజ్‌మెంట్ ట్రైనీ శ్రీనివాస్‌పై అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చేయి చేసుకున్నాడు. బాధితుడు రామగిరి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును నీరు గార్చేందుకు ఆర్జీ –3కి చెందిన అధికారిపై అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.

పూజల్లో పాల్గొన్న కోలేటి దామోదర్ గుప్తా

రాగినేడు నాగలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

- ప్రత్యేక హోమాలు..పూజలు..
- రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా పూజలు..

పెద్దపల్లి రూరల్, మే 19: మండలంలోని రాగినేడులోని స్వయంభూ శివలింగం (చెట్టు కింద శివయ్య)కు నాగ లింగేశ్వర స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా ఆద్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించి పూజలు చేశారు. పుష్పగిరి పీఠాధిపతి విద్యానంద శంకరభారతి మహాస్వామి చేతుల మీదుగా స్థానిక నాయకులు, ప్రముఖులు, రాష్ట్ర నాయకుల పర్యవేక్షణలో వార్షికోత్సవం నిర్వహించారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా హోమం నిర్వహించి పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయలంలో పూజలు, హోమాల జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ స్థల దాత పోత రాజుల భూమయ్య, కోలేటి శ్రీనివాస్‌గుప్తా, పోతరాజుల అవినాశ్, మల్క మధుకర్, ఆలయ పూజారులు రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. అనంతరం దేవాలయానికి పూజారులు, భక్తులు, ప్రముఖుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మల్క మధుకర్ ఏసీతో పాటు ఎలక్ట్రికల్ సామగ్రి వితరణ చేశారు.

వేడుకల్లో అంతర్గాం తహసీల్దార్, సీడీపీవోలు

తబితాలో పెళ్లి సందడి

జ్యోతినగర్(రామగుండం), మే 19: రామగుండంలోని తబితా బాలల సంరక్షణ కేంద్రంలో ఉంటున్న అనాథ యవతి మానసకు జనగామ జిల్లా రఘునాథపల్లికి చెందిన రాజేశ్‌తో ఈ నెల 21న డీడబ్ల్యూవో అధికారులు పెండ్లి నిశ్చయించారు. సోమవారం సంరక్షణ కేంద్రంలో హిందూ సాంప్రదాయ ప్రకారం పెళ్లి సందడి మొదలైంది. ఉదయం పాలపొరకతో మొదలైన వేడుకలు హల్ది, మొహందీ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ తరపున అంతర్గాం తహసీల్దార్ రవీందర్ రూ. 5వేలు అందజేసి మానసను ఆశీర్వదించారు. ఈ నెల 21న పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో జరిగే వివాహానికి పెళ్లి పెద్దగా కలెక్టర్ కోయ శ్రీహర్ష వ్యవహరించనున్నారు. చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ జితేందర్, కనక రాజ్, సీడీపీవోలు కవిత, అలేఖ్య, పుష్పలత, ఆర్జీ–1 జీఎం సతీమణి అనిత లలిత్‌కుమార్, అబ్దుల్ కలాం ట్రస్ట్ ఆర్గనేజర్ ప్రణీత్‌గౌడ్, సభ్యులు రాజేందర్, సురేశ్‌నాయక్, తబితా ఆశ్రమం నిర్వహకులు వీరేందర్‌నాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఉన్నారు.

మానసకు పుస్తె మట్టెలు అందజేత

రామగుండం తబితా బాలల సంరక్షణ కేంద్రంలోని అనాథ యవతి మానసకు పుస్తెమట్టెలు, చీరసారెను ఆర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు భీమనాతి విజయచంద్రశేఖర్ అందజేశారు.

రెస్క్యూలో ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు శిక్షణ


ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, మే 19 : ఆర్జీ–2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌లో రాష్ట్ర ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు విపత్తు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. 36రోజుల్లో 12 వందల మందికి వివిధ అంశాల్లో శిక్షణ అందించనున్నారు. సోమవారం రెస్క్యూ జీఎం కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వమించి ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) కే వెంకటేశ్వర్లు హాజయ్యారు. 130 ఏళ్ల చరిత్ర గల సింగరేణి ఎన్నో విపత్తుల నిర్వహణ పరిస్థితుల్లో పాల్గొని సమర్థవంతంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిందని గుర్తు చేశారు. సంస్థపై నమ్మకంతో విపత్కర పరిస్థితుల్లో ఆస్తుల పరిరక్షణ కోసం ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు శిక్షణనందించే గొప్ప అవకాశం దొరికిందన్నారు. గుడిపేట 13వ బెటాలియన్ కమాడెంట్ వెంకటరాములు, కాక్పొరేట్ క్వాలిటీ జీఎం డీఎల్ బైద్య, రెస్క్యూ సూపరిండెండెంట్ మాధవ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

జ్యోతినగర్, మే 19: మేడిపల్లి సెంటర్ ఏరియా లో ఓ ఇంట్లో పేకాడుతున్న వారిని ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ సోమవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2,390లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

మందులు సరఫరా చేయాలి

గోదావరిఖని, మే 19: సింగరేణి దవాఖానలో ఉద్యోగులకు, రిటైర్డు ఉద్యోగులకు నిరంతరం మందులను సరఫరా చేసేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండం రాంచందర్‌రావు, ప్రధానకార్యదర్శి భూపెల్లి బాణయ్య, ఉప ప్రధానకార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కొందరు ఉద్యోగులు నెలవారీగా బీపీ, షుగర్, గుండె, మోకాళ్ల నొప్పులకు సంబంధించిన మందులు నిత్యం వాడుతున్నట్లు తెలిపారు. ఇటీవల దవాఖానలో తగినంత మందుల సరఫరా కొరతతో ప్రతి వారం దవాఖానకు వెళ్తున్నారని తెలిపారు. నెల కు సరిపడా మందులు ఇవ్వాలని వారు యాజమాన్యాన్ని కోరారు.

నగదు అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

వైష్ణవి చికిత్స కు రూ. 1.04 లక్షలు సాయం

కమాన్ పూర్, మే 19: మండల కేంద్రంలోని పిల్లిపల్లె గ్రామానికి చెందిన ముక్కెర లక్ష్మి – వెంకటేశ్ దంపతుల పెద్ద కూతురు వైష్ణవి చికిత్స కోసం హెల్పింగ్ హ్యాండ్స్ పెద్ద మొత్తంలో సాయం అందించింది. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో రూ. 1,04,000 జమ చేశారు. ఈ డబ్బులను ఎస్ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స ఆధ్వర్యంలో అందజేశారు. వైష్ణవి కొద్ది కాలేయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నది. ఆమె వైద్య చికిత్సకు రూ, 6 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. హెల్పింగ్ హ్యాండ్స సభ్యులు స్పందించి తమ వంతుగా సాయం అందించారు. సాయం అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు సతీశ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బండ సాయి శంకర్, నారగోని సతీష్ , జబ్బార్ ఖాన్, గాదె బాలు ఇనగంటి రోహిత్ రావు,సాన రామకృష్ణారెడ్డి, మచ్చగిరి రాము, పిల్లి రాజు, మెడగోని విజయ్, మల్యాల విజయ్, గీసగోని శ్రీనివాస్,సయ్యద్ జాకీర్, మెహరాజ్ ఖాన్, మల్యాల రమేశ్, మల్యాల నరేశ్, నారగోని ప్రశాంత్, పిట్టల తిరుపతి, మెడగోని శేఖర్ ,సయ్యద్ నజీబ్, ఎండీ అజ్గర్, జంగపల్లి రాజేశం, దోనికేనా విజయ్, కొలేటి మహేశ్, సాన సురేశ్, కుసుమ శ్యామ్, గుజ్జ రణధీర్, వినయ్, చిగురు రవీందర్,సంద వంశీ, చొప్పరి సది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యం తాళలేక యువకుడి ఆత్మహత్య

ధర్మారం, మే 19: మల్లాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సంపత్ (25) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉనాయి. దీకొండ సుగుణ– లక్ష్మయ్య దంపతులకు కుమారుడు సంపత్‌కు కొన్ని నెలల క్రితం పచ్చకామెర్లు సోకడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖా నలో చికిత్స చేయించుకున్నాడు. ఈ క్రమంలో అతనికి షుగర్ నిర్ధార ణ అయ్యింది. మందులు వాడుతున్నప్పటికీ నయం కాకపోవడం, దీనికి కడుపు నొప్పి తోడు కావడంతో మనస్తా పానికి గురయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే సంపత్ మరణించాడు. కొడుకు మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సంపత్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల రోదనల మధ్య సాయంత్రం మృతుడికి అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మంథని ఫీల్డ్ చైర్మన్‌గా నల్లబూగ ఆదాము

మంథని, మే19 : ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్‌గా కాళేశ్వరం పాస్టర్ నల్లబూగ ఆదాము ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వాసాల జీవరత్నం ప్రకటించారు. సోమవారం మంథని మండల కేంద్రంలోని సీయోను చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎం కే జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా అంకరి కుమార్, సహాయ కార్యదర్శిగా బొల్లి సుదర్శన్, కోశాధికారిగా పాస్టర్ మంథని మార్క్, కార్యవర్గ సభ్యులుగా బూడిద పాల్, మంథని జకర్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఫీల్డ్ సెక్రెటరీ అంకరి కుమార్, సీయోను చర్చి పాస్టర్ దూడ మహేశ్, పాస్టర్లు చేకుర్తి చందు, పాగె హనోక్, కలువల సామేల్, అజ్మీరా దయరాజు, బొడ్డు సామేల్, ప్రభుదాస్, గద్దల రాజేశ్, వంగరి కోటేశ్, కిరణ్ కుమార్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి

రామగిరి, మే 19: కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐటీయూ నాయకులు కుమార్, వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈమేరకు సుందరయ్య 40వ వర్ధంతి పురస్కరించుకొని సీఐటీయూ కార్యాలయంలో జెండా విష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో సీపీఎం పార్టీ నిర్మాతలలో ఒకరైన సుందరయ్య పీడిత, అణగారిన వర్గాలకు ఎన్నో ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించారన్నారు. జీవితాంతం నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి అని అన్నారు. నాయకులు ప్రభాకర్, కొమురయ్య పాల్గొన్నారు.

జ్యోతినగర్, మే 19: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సారథి పుచ్చపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఘనంగా నివాళులర్పిం చింది. రామగుండం అంబేద్కర్ సెంటర్, ఎన్టీపీసీలోని అన్నపూర్ణకాలనీ, ఇందిరమ్మకాలనీ, భగత్‌సింగ్‌కాలనీలలో సీపీఎం పతాకాలను ఎగుర వేశారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి, నాయకులు ఎం రామాచారి, ముత్తునూరి సంపత్, తోట రవీందర్, గుండు కనకయ్య, భాస్కర్, సతీశ్, సురేశ్, చారి, లింగయ్య, సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లిలో..

పెద్దపల్లి టౌన్, మే 19: జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీపీఎం ఉద్యమ నిర్మాత సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ దేశానికి పుచ్చలపల్లి సుందరయ్య అందించిన జీవిత విశేషాలను తెలిపారు. ఇక్కడ నాయకులు సిపెల్లి రవీందర్, గడ్డండ జ్యోతి, కల్లేపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావన్, జిల్లేల ప్రశాంత్, కుమ్మరి నవీన్, ఆది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిని వేధించిన నిందితుడికి జైలు

రామగిరి, మే 19: రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో నివాసం ఉంటున్న బాధితురాలిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంచరాలకు చెందిన కొత్తపల్లి రాము వేధించడంతో 2021లో రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని కోర్టులో రిమాండ్ చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో నిందితడికి మూడు నెలల జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ పెద్దపల్లి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి కే సునీత తీర్పునిచ్చారని ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.